క్లుప్తంగా

రెగ్యులరైజ్ చేయాలని ధర్నా

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కుక్టు జేఏసీ, కుక్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పరిపాలనా భవనం వద్ద ధర్నా చేశారు. పెద్ద ఎత్తున నిరసనలు, నినాదాలు చేశారు. యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు, కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ అన్ని యూనివర్సిటీల్లో 1335 మందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోబాధ్యులు చిర్రరాజు, జి.కృష్ణ, బి.సతీష్, బి వెంకటగోపినాథ్, ఫిరోజ్‌పాషా, మధుకర్‌రావు, రవీందర్, రాజేష్, లక్ష్మారెడ్డి, రవికుమార్, కవిత, వినుత కల్పన, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీట్ల సంఖ్య పెంచాలి

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలోని అన్ని విభాగాల్లో సీట్ల సంఖ్యను పెంచాలని, ఇంటర్వ్యూలలో మార్కులు కూడా పెంపుదల చేయాలని బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సోషల్ సైన్స్ డీన్ ఆచార్య విజయబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. అందజేసిన వారిలో బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, బాధ్యులు నాంపెల్లి అనిల్, సాయితేజ, రాకేష్, సునిల్, సౌజన్య, ప్రియాంక తదితరులు ఉన్నారు.

బాక్సింగ్ శిబిరం ప్రారంభం

హసన్‌పర్తి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వేసవికాలపు ఉచిత బాక్సింగ్ శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నెలరోజుల పాటు నిర్వహించే ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీఎస్ఏ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఎస్సై విజయ్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ జిల్లా చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, కోచ్ నరేంద్రదేవ్, ఫిజికల్ డైరెక్టర్ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

50 మంది నియామకం

కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్‌కు కొత్తగా 50 మంది యువ రైల్వే పాయింట్స్‌మెన్లు నియామకమైనట్లు మంగళవారం రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్‌కు ఇటీవల ఆర్ఆర్‌బీ ద్వారా కొత్తగా 200 మంది యువ రైల్వే పాయింట్స్‌మెన్లు వచ్చారని తెలిపారు. కాజీపేట జంక్షన్ కేంద్రంగా 50 మందికి నెల రోజుల పాటు శిక్షణ ఇచ్చి విధులకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.

నోటీసులు అందజేత

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేట ఇమాంపూర్ వీధిలోని ఖాళీ ప్లాట్లలో మొరం పోసి చదును చేయకుండా ఏళ్ల తరబడి వదిలేశారు. దీంతో ఆ కాలనీలో మురుగునీరు అంతా ఖాళీ స్థలాల్లోకి చేరడంతో ఇళ్ల మధ్య మురుగుకుంటగా మారింది. దీంతో పందులు స్వైర విహారం, ప్రజలు దోమల మోతతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. దీనిపై స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు ఇటీవల సామాజిక కార్యకర్త ఎండీ. ఫసీ వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి ఆయన బల్దియా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. స్థల యజమానికి హెచ్చరిస్తూ మంగళవారం బల్దియా జవాన్లు అనిల్, సారంగపాణిలు నోటీసులు జారీ చేశారు.

రేణుకా ఎల్లమ్మ బోనాలు



కాజీపేట అర్బన్ : కాజీపేట మండలం కడిపికొండలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేణుకా ఎల్లమ్మ బోనాల మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి జగర్లపూడి శ్రీనివాస్‌శర్మ రేణుక ఎల్లమ్మను అలంకరించారు. ప్రత్యేక పూజల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని పూజలు చేశారు. మహిళలు నెత్తిపై బోనమెత్తి ఇంటి నుంచి బయలుదేరి ఎల్లమ్మ దేవతకు సమర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, దర్గా పీఏసీఎస్ చైర్మన్ వనంరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు కంకణాల సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను తొలగించాలి

కేయూ క్యాంపస్: ఉమ్మడి వరంగల్ జిల్లాకేంద్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను తొలగించాలని కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ డాక్టర్ తీగల ప్రేమ్‌సుందర్ డిమాండ్ చేశారు. మంగళవారం యూనివర్సిటీలో నిర్వహించిన వివిధ విద్యార్థి సంఘాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

హనుమాన్ శోభాయాత్ర

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్‌లో మంగళవారం రాత్రి హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల వెంట నిర్వహించారు. కార్యక్రమంలో మునిగాల సదానందంగౌడ్, మారగోని భిక్షపతి, తొట్టె ప్రవీణ్, నిఖిల్‌రావు, శ్రవణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకులాల విద్యార్థుల ప్రతిభ

- సంజనకు సెకండియర్‌లో 984 మార్కులు
- ఫస్టియర్‌లో ముగ్గురికి 463 మార్కులు


సంజన


ప్రణీత్


ఆశ్రిత


మానస


ఎస్.ఆరాధ్య


చరణ్


బండి రిషిత


శ్రీ సహస్ర


అక్షిత

విద్యారణ్యపురి: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహాత్మాజ్యోరావుపూలే బీసీ గురుకుల్లాలోని విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. 14 గురుకులాల్లో ఇంటర్ సెకండియర్‌లో 912మంది విద్యార్థులకు గాను 749మంది (82శాతం)ఉత్తీర్ణత సాధించారని ఆర్‌సీఓ మనోహర్ రెడ్డి తెలిపారు. ఫస్టియర్‌లో1027 మందికి 732మంది (71శాతం) ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

సెకండియర్‌లో సత్తాచాటిన విద్యార్థులు

హనుమకొండ జిల్లాలోని పెద్దాపూర్ బాలికల బీసీ గురుకుల కళాశాలలో ఎంపీసీ సెకండియర్‌లో బి.సంజన 984/1000 మార్కులు సాధించింది. అదే గురుకుల కళాశాలలో బీపీసీలో సీహెచ్ వందన 978 మార్కులు సాధించారు. శాయంపేట బీసీ బాలుర గురుకుల కళాశాలలో సీఈసీలో ఎం.ప్రణీత్ 973/1000 మార్కులు సాధించినట్లు వివరించారు.

ఫస్టియర్‌లో..

ఇంటర్ ఫస్టియర్‌లో వరంగల్‌లోని బాలికల బీసీ గురుకుల కళాశాలలో ఎంపీసీలో ఎస్.అశ్రిత 463/470, ఎస్.ఆరాధ్య 463, నెక్కొండ బాలికల బీసీ గురుకులంలో ఎంపీసీలో మానసకు 463మార్కులు సాధించారు. వరంగల్ బాలికల బీసీ గురుకులంలో బీపీసీలో బి.రిషితా 435, శ్యాయంపేట గురుకులానికి చెందిన బి.చరణ్‌కు 481 మార్కులు సాధించారని మనోహర్‌రెడ్డి తెలిపారు.

కేజీబీవీల్లో విద్యార్థినుల ప్రతిభ

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ కేజీబీవీ విద్యార్థిని చీరాల శ్రీసహస్ర ఎంపీసీ సెకండియర్‌లో 1000 మార్కులకు 988 మార్కులు సాధించి తన ప్రతిభను చాటింది. హనుమకొండ జిల్లాలో 9 కేజీబీవీల్లో ఇంటర్ సెకండియర్‌లో 386 మంది విద్యార్థినులకు 311 మంది ఉత్తీర్ణత (80.56శాతం) సాధించారు. ఫస్టియర్‌లో 396మందికి 273 మంది 69 శాతం ఉత్తీర్ణత సాధించారని డీఈఓ ఎండి అబ్దుల్‌హై, కమ్యూనిటీ మొబలైజింగ్ కోఆర్డినేటర్ బి.రాధ తెలిపారు.

మోడల్ స్కూల్స్‌లో...

జిల్లాలో 3 మోడల్ స్కూళ్లలో సెకండియర్‌లో 300 మందికి 174 మంది 58 శాతం ఉత్తీర్ణత సాధించగా ఫస్టియర్‌లో 271మందికి 153 మంది 56.45 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మైనార్టీ విద్యార్థుల ప్రతిభ

హనుమకొండలోని బాలికల మైనార్టీ గురుకులంలో బీపీసీ సెకండియర్‌లో అక్షిత 1000 మార్కులకు 981 మార్కులు సాధించింది. తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యూకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో అక్షిత టాపర్‌గా నిలిచారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 16 గురుకులాల్లో ఇంటర్ సెకిండియర్ పరీక్షల ఫలితాల్లో 88 .7 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని రీజినల్ లెవల్ సెంటర్ కన్సల్టెంట్ శ్రీపాలా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో 85.3 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రజాధనం వృథా చేస్తే చర్యలు తీసుకోవాలి

- సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్


మాట్లాడుతున్న సుదర్శన్

ఖిలా వరంగల్ : అభివృద్ధి పేరుతో ప్రజాధనం వృధా చేస్తే చర్యలు తీసుకోవాలని సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో బంగారు ఆభరణాలపై ట్రేడ్‌హాల్ మార్క్ లోపభూయిష్టంగా కొనసాగుతుందని చెప్పారు. మంగళవారం ఢిల్లీలోని నోయిడాలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత ప్రమాణాల సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) పై 24 రాష్ట్ర వినియోగదారుల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర, వరంగల్ జిల్లా ప్రతినిధిగా ఆయన హాజరై మాట్లాడారు. వినియోగదారులు కొనుగోలు చేసే బంగారు ఆభరణాలపై తప్పనిసరిగా హాల్ మార్క్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీసీఐ జాతీయ నాయకులు డాక్టర్ అనంత శర్మ, డాక్టర్ అరుణ్‌కుమార్, దేవేంద్ర తి వారీ, బీ.ఐ.ఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్‌కుమార్, అధికారులు సాంగ్లా, అమిత్ ఝా, డిప్యూటీ డీ.జీ.కే అన్సరా, దీపక్ శుక్లా పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవద్దు

ఖిలా వరంగల్: ఇంటర్, టెన్త్ విద్యార్థులు ఉత్తీర్ణత కాలేదని మనోవేదనతో ఆత్మహత్యలు చేసుకోవద్దని మీ తల్లిదండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తున్నారని సామాజిక న్యాయవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్ సూచించారు. మంగళవారం వరంగల్ ఫోర్ట్‌రోడ్డు విద్యానగర్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు తదుపరి పరీక్షల్లో ఉత్తీర్ణులై అనేక మంది దేశానికే ఆర్థికవేత్తలుగా, శాస్త్రవేత్తలు స్థాయికి ఎదిగిన వారు ఉన్నారన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, రహీ మత్, సుమన్, శ్వేత కోమల, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం


పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ సారయ్య దంపతులు

రామన్నపేట : వరంగల్ పోచమ్మమైదాన్‌లోని శ్రీశ్రీశ్రీ ఆనంద బాప్ప ఆంజనేయస్వామి దేవస్థానంలో శిలాధ్వజస్తంభ దివ్యప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గురుస్వామి లక్ష్మీనారాయణ గురుభవాని దశమహా విద్య సహితి మానసాదేవి ప్రత్యంగిరా దేవి, ఉపాసకులు దండ పీఠం గురువర్యులు పూజలు నిర్వహించగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దంపతులు పాల్గొన్నారు. మంగళవారం మొదటి రోజు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, పంచగవ్య ప్రాశన, రక్షాబంధం, దీక్షాధారణ, గోపూజ, యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన, సాయంత్రం యాగశాల మంటపదేవాతా అవహన పూజలు, వా స్తుహోమం, అగ్నిప్రతిష్ఠ, ప్రతిష్ఠ హోమాలు నిర్వహించారు. 10,11వ తేదీల్లో పూజలు కొనసాగనున్నట్లు ఎమ్మెల్సీ సారయ్య తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కార్పొరేటర్ బస్వరాజు కుమార్, శిరీష శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్, మల్లేశం,శ్రీధర్, ఎండీ.మస్తాన్, సదానందం, భాస్కర్ పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం

కాజీపేట: పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళకు 108 సిబ్బంది అత్యవసర సమయంలో సురక్షితంగా కాన్పు చేయగా పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. కాజీపేట మండలం రాంపురం గ్రామానికి చెందిన ప్రశాంతికి మంగళవారం తెల్లవారుజామున పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేశారు. అంబులెన్స్‌లోనే నొప్పులు అధికం కావడంతో ఎమర్జెన్సీ టెక్నీషియన్ అంబులెన్స్‌లోనే కాన్పు చేయడంతో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డలను జీహెచ్ఎంసీలో చేర్పించారు. మెడికల్ టెక్నీషియన్ లింగాల శివకుమార్, పైలెట్ కుమారస్వామికి మహిళ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జ్‌గా ఆచార్య షమిత

కేయూ క్యాంపస్: కేయూ లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జ్‌గా జువాలజీ విభాగం ఆచార్యులు జి.షమిత నియమితులైనట్లు మంగళవారం రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ రాధికారాణి నుంచి షమిత బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఆమె కేయూ అకాడమిక్ ఆడిట్ డీన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

సంతకాల సేకరణ

మడికొండ: భారత జాతీయ మహిళా సమైక్య పిలుపులో భాగంగా మహిళా రేంజర్లకు న్యాయం చేయాలని మంగళవారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా రాసమల్ల దీన మాట్లాడుతూ ఢిల్లీలో కొద్దిరోజులుగా నిరసన తెలుపుతున్న మహిళా రేంజర్లకు న్యాయం చేయాలని, వారి డిమాండ్లను నేరవేర్చాలని కోరారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో చండీహోమం

కాశిబుగ్గ : వరంగల్ కాశిబుగ్గ కాశీవిశ్వేశ్వరాలయంలో మంగళవారం మూల నక్షత్రం పురస్కరించుకుని ఆలయ యాగశాలలో మహా చండీహోమం కనులపండువగా నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేశారు.

నరసింహారెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం

వరంగల్ చౌరస్తా : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి జీవితం నేటి తరాలకు ఎంతో ఆదర్శనీయం, అనుసరణీయం అని ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం భీమిరెడ్డి నరసింహారెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

శ్రీరాజరాజేశ్వరీ దేవాలయంలో పూజలు

హన్మకొండ కల్చరల్ : వరంగల్‌లోని ఎంజీఎం సమీపంలోని శ్రీగణేష సుబ్రమణ్య సహిత శ్రీరాజరాజేశ్వరీదేవి దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలలో భాగంగా మొదటిరోజు మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు ఝెల్లంభట్ల లక్ష్మణశర్మ అధ్వర్యంలో శ్రీవిఘ్నేశ్వరస్వామికి 52 లీటర్ల చెరుకు రసంతో అభిషేకం, అర్చన, హోమం నిర్వహించారు. అనంతరం దూర్వాపత్రాలతో (గరిక)శోభాయమానంగా అలంకరించి మహాహారతి జరిపారు.

దర్గా సందర్శన

కాజీపేట రూరల్ : కాజీపేట హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గాను మంగళవారం నేషనల్ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద షాహెజాది దర్శించుకున్నారు. దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా మైనార్టీ కమిషన్ మెంబర్‌కు ముస్లిం సంప్రదాయ ప్రకారం ఘనస్వాగతం పలికారు. మైనార్టీల సమస్యలు, అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు.

సమస్యలను పరిష్కరించాలి

న్యూశాయంపేట : వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నగరానికి విచ్చేసిన జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సయ్యదా షహెజాదీకి వివిధ మైనారిటీ సంఘాల ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. కలిసిన వారిలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడు జానీ దర్శన్‌సింగ్, ఎంఐఎఫ్ చైర్మన్ డాక్టర్ అనీస్ సిద్దీఖీ, నదీం బేగ్, నాజ్రీన్, క్రిష్టియన్ మైనారిటీ ప్రతినిధులు డాక్టర్ చిన్ని జోయల్, డాక్టర్ మంద కుమార్, కనుకం కరుణాకర్, జన్ను ఆరోగ్యం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌మహ్మద్, జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు సర్వర్ మోహియొద్దీన్, పాల్గొన్నారు.

నేటి నుంచి ఆహ్వాన నాటక పోటీలు

హన్మకొండ కల్చరల్ : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యవేదిక అధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఆహ్వాన నాటక పోటీలు బుధవారం ప్రారంభకానున్నాయి. వరంగల్ పోతన విజ్ఞానపీఠం ఆడిటోరియంలో సాయంత్రం 5 గంటల నుండి జరిగే కార్యక్రమాలలో రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించనున్నారు. కళాభిమానులు, కళాకారులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

15 నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు

కాశిబుగ్గ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 నుంచి 31 వరకు మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల ఆధికారి ఎస్.ఇందిర తెలిపారు. ఈనెల 15 నుంచి 17 వరకు నిర్వహించే వరంగల్, ఖిలావరంగల్ మండల స్థాయి పోటీలపై సంబంధిత ఆధికారులతో ఓ సిటీ స్టేడియంలో సమావేశం నిర్వహించారు. వరంగల్ మండల స్థాయి క్రీడలు ఓ సిటీలో, ఖిలావరంగల్ మండల స్థాయి పోటీలు జీహెచ్ఎస్ శంభునిపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు 13లోపు ఓ సిటీ స్టేడియంలో లేదా 9515108338, 9848094281 నంబర్లలో సంప్రదించాలని వారు సూచించారు.

ముగిసిన రైల్వే విద్యుత్ వారోత్సవాలు

కాజీపేట రూరల్ : జంక్షన్‌లో మంగళవారం రైల్వే శాఖ విద్యుత్ వారోత్సవాలు ముగిసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్ రైల్వే ఎలక్ట్రికల్ మెయింటనెన్స్ డిపార్ట్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో మే 3 నుంచి 9 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలు-ఎలక్ట్రికల్ సేఫ్టీ వీక్‌ను నిర్వహించినట్లు తెలిపారు.

శ్రీప్రసన్నాంజనేయుడికి పూజలు

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేట విశ్వనాథకాలనీలోని శ్రీప్రసన్నాంజనేయస్వామికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన పూజారి జాగుర్లపూడి కోటయ్య శర్మ, ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం లక్షతమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీసీఐ జీఎం సేవలు ప్రశంసనీయం


జీఎం అమర్‌నాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు

వరంగల్: సీసీఐ వరంగల్ బ్రాంచి జనరల్ మేనేజర్‌గా పి.అమర్‌నాథ్‌రెడ్డి అందించిన సేవలు మరువలేమని వరంగల్ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతలపల్లి వీరారావు అన్నారు. మంగళవారం జిల్లా కాటన్ అసోసియేషన్ భవనంలో బదిలీపై వెళ్తున్న అమర్నాథ్‌రెడ్డికి, నూతన జీఎంగా బాధ్యతలు చేపట్టిన అర్జున్‌దవేలకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వీరారావు మాట్లాడుతూ అమర్నాథ్‌రెడ్డి రైతులకు, జిన్నర్స్‌కు సహాయ సహకారాలు అందించారన్నారు. అదే విధంగా బాధ్యతలు చేపట్టిన డీజీఎం అర్జున్‌దవే సైతం భవిష్యత్‌లో అదే సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కట్కూరి నాగభూషణం, కోశాధికారి గోపిశెట్టి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు పింగిలి మల్లారెడ్డి, కమిటీ సభ్యులు రతన్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి కుట్టుమిషన్ అందజేత


కుట్టుమిషన్‌ను అందిస్తున్న కాలనీవాసులు

కాజీపేట: కాజీపేట ప్రశాంత్‌నగర్ ఫేజ్-3కి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి మంగళవారం ఎఫ్‌బీహెచ్‌హెచ్ఎస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో కాలనీవాసులు కుట్టుమిషన్‌ను అందజేశారు. కాలనీకి చెందిన పావని-సైదులు దంపతులు కూలీనాలీ చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తుండగా విధి వక్రీకరించడంతో సైదులు కాళ్లు చచ్చుబడిపోయి ఇంటికే పరిమితమైపోయాడు. దీంతో కుటుంబ భారం పావనిపై పడగా కాలనీమహిళ పెద్దలు వారి ఆర్థిక పరిస్థితిని ఎఫ్‌బీహెచ్‌హెచ్ఎస్ స్వచ్ఛంద సంస్థ వారికి వివరించారు. వారు స్పందించి కుట్టుమిషన్‌ను అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు బొల్లం విజయ, వాణి, లత, మంజుల, విన్న్య, రమ, కుమారిలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో జే.బీ కళాశాల ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నయీంనగర్: ఇంటర్ ఫలితాల్లో జే.బీ (జై భారత్) జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. సెకండియర్ ఎంఈసీ విభాగంలో పి.రిషిక 976, ఖుషి అగర్వాల్ 971, ఎల్.మనస్విని 966, ఆర్.అఖిల 961, ఎండీ.ఆశిర్ రహిన్ 955, ఎస్.నాగ ప్రతిక్ 949, వి.నాగహర్షిత 947, జి.ప్రేమ్‌కుమార్ 942, పి.సాహితి శర్మ 940, 922, 921, 913, 913, 912, 901 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఫస్టియర్‌లో ఎంఈసీ విభాగంలో సిద్విక్ 487, బి.చిరుహాస్ 481, ఆర్‌పి.హితేష్ 455, పి.సాయి అక్షయ్ 453, సాక్షి అగర్వాల్ 423, టి.రేవంత్ 421, పి.తన్మయ్ 419, టి.శ్రీనిత్య 416 మార్కులు సాధించి తమ ప్రతిభను చూపారు. వీరిని జై భారత్ (జె.బీ) జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరుణాకర్ రావికంటి అభినందిస్తూ, అధ్యాపకుల బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే గడిచిన 16 ఏళ్ల నుంచి జిల్లాలో ప్రథమ స్థానాన్ని పొందుతున్నట్లు తెలిపారు. అధ్యాపకులు శ్రీ విశ్వనాథ్, ప్రశాంత్‌రెడ్డి, భానుప్రసాద్, జనార్దన్, వరలక్ష్మీ, మధు విద్యార్థులను అభినందించారు.

‘ధృవ’ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మార్కులు


విద్యార్థులను అభినందిస్తున్న ధృవ కళాశాల చైర్మన్, డైరెక్టర్లు

వరంగల్: వరంగల్ పోచమ్మమైదాన్‌లోని ‘ధృవ’ జూనియర్ కళాశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల చైర్మన్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో 470 మార్కులకు గీకురు ఉజ్వల(464), నల్లెల కృతిక(463), పరిపాటి శ్రీనిధి(463), బైపీసీలో 440 మార్కులకు జువేరియా ఐమన్(426), నూర్జహాన్(424), సల్మా సిద్దికా(423), సీఈసీలో 500మార్కులకు రింషా నాజ్(484), కంది నందిని(478), జువేరియా తస్నీం(473), సెకండియర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీలో 1000 మార్కులకు మదూరి లక్ష్మీప్రసన్న (978), నల్లెల రీతిక(973), తహసీయత్ ఫాతీమా (986), నిధిఫల్(980), గట్టు నవ్య(967), ననసబ(960)లు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను చైర్మన్ అకుల శ్రీనివాస్, డైరెక్టర్లు ఆకుల సంపత్, సతీష్‌కుమార్ మంగళవారం పుష్పగుచ్చాలను అందించి అభినందించారు.

సత్తా చాటిన ‘శ్రీ సాయి’ విద్యార్థులు


సట్ల రచన

హసన్‌పర్తి: భీమారంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తా చాటారు. జూనియర్ ఎంపీసీలో సట్ల రచన (467/470మార్కులు), సిరిపురం వర్షిత (465), దుర్కి అక్షయ(464), పాక యశ్వంత్ (464) సాధించినట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ శివకుమార్ తెలిపారు. బీపీసీ విభాగంలో ఎస్.భూమిక (435/440 మార్కులు), సీఈసీ విభాగంలో షేక్‌హసన్ (487/500మార్కులు)లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. సీనియర్ ఇంటర్ సీఈసీ లో కృష్ణబచర్ (977/1000) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఉప్పుల కుమారస్వామి, డైరెక్టర్లు అనుమాండ్ల విద్యాసాగర్, ఆకుతోట శాంతరాం, పంజాల ప్రభాకర్, నరేందర్‌లు అభినందించారు.

ఆర్‌డీ విద్యార్థుల విజయభేరి


విద్యార్థులను అభినందిస్తున్న ఆర్‌డీ యాజమాన్యం

నయీంనగర్: ఇంటర్ ఫలితాల్లో ఆర్‌డీ కళాశాల విజయఢంకా మోగించింది. సెకండియర్ ఎంపీసీలో 989 మార్కులు, బైపీసీలో 986 మార్కులు సా. దించటమే కాక 980 మార్కులకు పైగా 11 మంది విద్యార్థులు సాధించారని ఆర్‌డీ యాజమాన్యం తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలోని కళాశాలలో ఉత్తీర్ణత శాతంలో కూడా ఆర్‌డీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. గత రెండు దశాబ్దాలుగా ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తూ తన స్థానం ఉన్నతంగా నిలుపుకుంటుంది. ఫస్టియర్ ఎంపీసీలో 466, 465, 462, 462, 461 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారు. అద్భుత విజయాలను సాధించిన విద్యార్థులను, అంకితభావంతో పనిచేసిన అధ్యాపకులను, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాలల యాజమాన్యం డాక్టర్ కోడూరి రాంమూర్తి, బండి మల్లేశం ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రస్థాయి టాపర్లుగా విస్‌డమ్ ప్రైం విద్యార్థులు

వరంగల్: వరంగల్ పోచమ్మమైదాన్‌లోని విస్‌డం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి అనిల్‌కుమార్ తెలి పారు. మంగళవారం కళాశాలలో మాట్లాడుతూ ఇంటర్ సెకండియర్ బైపీసీ, ఎంపీసీలో 1000 మార్కులకు కూనూరు బిందు(984), కోడూరి సుష్మ(976), ఇంటర్ ఫస్టియర్ బైపీసీలో బుషవేనా పల్లవి 440 మార్కులకు 429, ఎంపీసీలో 470 మార్కులకు వేమునూరి సౌమ్య 459 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ కామర్ అలీ బేగ్, ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్, డైరెక్టర్లు మాడిశెట్టి అశోక్, అబ్దుల్ హలీం, మహ్మద్ అలీ పర్వేజ్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

రామప్ప కళాశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న రామప్ప కళాశాల సెక్రటరీ కర్ణాకర్‌గౌడ్

రామన్నపేట : ఇంటర్ ఫలితాల్లో రామప్ప కళాశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబర్చారు. నగరంలోని బస్టాండ్ సమీపంలోని రామప్ప జూనియర్ కళాశాల విద్యార్థి బొల్లం రిషిక ఫస్టియర్ ఎంపీసీలో 463 మార్కులు సాధించగా, శ్రీవల్లి 461, అలేఖ్య 461, సెకండియర్ ఎంపీసీలో తమ్మనవెని సాక్షిత 976, కసబ్ సాక్షిత్ 973, సీఈసీలో లౌక్య, స్వాతిలు 976 మార్కులతో పాటు పలువురు మెరుగైన మార్కులు సాధించినట్లు కళాశాల సెక్రటరీ ఐలీ కర్ణాకర్‌గౌడ్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ కర్ణాకర్‌గౌడ్, అడ్వైజర్ తేజస్వి, నాగేశ్వరరావు, చంద్రమోహన్, అధ్యాపక బృందం అభినందించారు.

కాళోజీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

హసన్‌పర్తి: విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో చింతగట్టు క్యాంప్‌లోని కాళోజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో జె. శ్రావణ్‌కుమర్ (985/1000మార్కులు), బీపీసీ విభాగంలో జి. అశ్రిత (978), జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.నాగరాజు (462/470 మార్కులు), బీపీసీ విభాగంలో ఎల్.భాస్కర్ (430), సీఈసీ విభాగంలో కె.రాజేశ్వరీ(469/500 మార్కులు), ఎంఈసీ విభాగంలో సింధుప్రియా(447) సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు తిరుపతి,అనిల్,టి.మధుకర్‌రెడ్డి, ఎం.సతీష్‌కుమార్‌లు అభినందించారు.

సాయి శివానీ విజయభేరి

భీమారంలోని సాయి శివానీ జూనియర్ విజయభేరి మోగించింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో రోహిత్ (465/470 మార్కులు), చింతలపాణి హరిత(464), తడక ఉదయ్‌శ్రీ (464), సీనియర్ ఇంటర్ ఎంపీసీలో పోలా శ్రీయ (989/1000మార్కులు), బీపీసీ విభాగంలో ఎం.భవానీ(980) మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ తెలిపారు.